ప్రెసిషన్ ఇంజినీరింగ్‌కు కేంద్రంగా హైదరాబాద్

- ఏరోస్పేస్‌లో పెట్టుబడులకు ప్రత్యేక కార్యాచరణ
- స్థానికంగానే విమాన విడిభాగాల తయారీ, నిర్వహణకు అవసరమైన టూలింగ్
- జేఈహెచ్ ఏరోస్పేస్ 'టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, నవంబర్ 17 (విజయక్రాంతి): ప్రెసిషన్ ఇంజినీరింగ్‌కు కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. విడిభాగాల తయారీతో పాటు వాటికి అవసరమైన టూలింగ్, అధునాతన యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్రంలోనే అందుబాటులోకి తెచ్చేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామన్నారు. విమానాలు, విమాన ఇంజిన్ల అసెంబ్లింగ్, మరమ్మతులు, నిర్వహణకు అవసరమైన ప్రత్యేక టూల్స్, ఫిక్చర్లు, గేజ్‌ల తయారీ కోసం రంగారెడ్డి జిల్లా కొత్తూరులో జేఈహెచ్ ఏరోస్పేస్ ఏర్పాటు చేసిన 'టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను మంగళవారం మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'తెలంగాణ రైజింగ్–2047' విజన్‌లో భాగంగా రాష్ట్రాన్ని అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, ఏరోస్పేస్, రక్షణ, సాంకేతిక రంగాల్లో ప్రపంచస్థాయి పెట్టుబడులకు, పరిశ్రమలకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నామన్నారు. ముఖ్యంగా ఏరోస్పేస్ రంగంలో జాతీయ, అంతర్జాతీయస్థాయి సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా కాంప్రహెన్సివ్ ఎకో సిస్టంను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. విడిభాగాల తయారీతో పాటు డిజైన్, ఇంజినీరింగ్, ప్రెసిషన్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, టెస్టింగ్ తదితర విభాగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ప్రపంచస్థాయి సంస్థలు, దేశీయ పరిశ్రమలు, పరిశోధనా సంస్థలతో స్థానిక ఎంఎస్ఎంఈలను అనుసంధానించడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విమానాలకు అవసరమైన ప్రత్యేక పరికరాలు, ఫిక్చర్లు, గేజ్‌ల కోసం ఇప్పటివరకు కొద్దిమంది ప్రత్యేక సరఫరాదారులపై లేదా విదేశాలపై కంపెనీలు ఆధారపడాల్సి వచ్చేదన్నారు. ఇలాంటి అధునాతన టూలింగ్ సామర్థ్యాలు హైదరాబాద్‌లో అందుబాటులోకి రావడం రాష్ట్ర పారిశ్రామిక రంగ వృద్ధికి మరింత ఊతమిస్తుందన్నారు. ఏరోస్పేస్ గ్లోబల్ సప్లై చైన్‌లో 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేందుకు ఇలాంటి కేంద్రాలు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్, జేఈహెచ్ ఏరోస్పేస్ సీఈవో విశాల్ సంఘావి, సీవోవో వెంకటేష్ ముద్రగళ్ల తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ సంస్థలపై రెరా కొరడా

- కొనుగోలుదారులకు వడ్డీతో చెల్లించండి
- నిబంధనల ఉల్లంఘన, ప్లాట్ల అప్పగింతలో జాప్యంపై చర్యలు
- సనాలి ఐటీ పార్క్‌కు రూ.25 లక్షల జరిమానా
- వాసవికి 10.85% వడ్డీ భారం
- త్రిపురకు రూ.41.85 లక్షల రిఫండ్ ఆదేశం
- ఆదిత్య, భువతేజ సహా పలు సంస్థలకు భారీ షాక్
- ఆదేశాలు అమలు చేయకుంటే అదనపు జరిమానా తప్పదని హెచ్చరిక

హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 17 (విజయక్రాంతి): నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణ సంస్థలపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీజీ రెరా) కొరడా ఝుళిపించింది. నిర్మాణాల్లో జాప్యం, నిర్దేశిత గడువులోగా ఫ్లాట్లు, ప్లాట్లు అప్పగించకపోవడం, రిజిస్ట్రేషన్ లేకుండానే ప్రాజెక్టుల విక్రయాలు చేపట్టడం తదితర అంశాలపై అందిన ఫిర్యాదులను విచారించిన అథారిటీ.. ఎనిమిది నిర్మాణ సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. భారీగా జరిమానా విధించడంతో పాటు, కొనుగోలుదారులు చెల్లించిన సొమ్మును వడ్డీతో సహా తిరిగి ఇవ్వాలని స్పష్టం చేసింది.

సంస్థల వారీగా రెరా జారీ చేసిన ఆదేశాలివే..

- మంచిరేవులలోని 'సనాలి ది ఎడ్జ్' ప్రాజెక్టు విషయంలో సనాలి ఐటీ పార్క్ సంస్థ నిబంధనలను ఉల్లంఘించినట్లు రెరా గుర్తించింది. ప్రాజెక్టుకు అవసరమైన రెరా రిజిస్ట్రేషన్ పొందకుండానే ప్రకటనలు ఇవ్వడం, బుకింగ్‌లు స్వీకరించడం, విక్రయాలు చేపట్టినందుకు ఆ సంస్థకు రూ.25 లక్షల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని 30 రోజుల్లోగా చెల్లించాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎలాంటి ప్రకటనలు, బుకింగ్‌లు, విక్రయాలు చేపట్టరాదని ఆదేశించింది.
- వాసవి రియల్టర్స్ ఎల్ఎల్పీ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయనందుకు గాను కొనుగోలుదారు చెల్లించిన రూ.49.50 లక్షలపై 2025 ఫిబ్రవరి 7 నుంచి ఏడాదికి 10.85 శాతం వడ్డీ చెల్లించాలని స్పష్టం చేసింది.
- త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ నిర్దేశిత గడువులోగా ఫ్లాట్‌ను అప్పగించడంలో విఫలమైనందున కొనుగోలుదారుకు రూ.41.85 లక్షలు వడ్డీతో సహా తిరిగి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.
- ఎస్‌వీఎం ఆదిత్య హోమ్స్ ఒప్పందం ప్రకారం నిర్మాణ పనులు పూర్తి చేసి ఫ్లాట్‌ను అప్పగించకపోవడంతో కొనుగోలుదారుకు రూ.27.16 లక్షలు తిరిగి చెల్లించాలని ఆదేశించింది.
- శ్రీ ఆదిత్య స్కేర్స్ సంస్థ కూడా నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టును అప్పగించకపోవడంతో కొనుగోలుదారు చెల్లించిన రూ.17 లక్షలను వడ్డీతో సహా వెనక్కి ఇవ్వాలని స్పష్టం చేసింది.
- నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన భువతేజ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ సంస్థ.. కొనుగోలుదారుకు రూ.26 లక్షలు తిరిగి చెల్లించాలని తేల్చి చెప్పింది.
- బీవీఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ సంస్థకు సంబంధించి కొనుగోలుదారు రూ.7 లక్షలు చెల్లించిన తేదీ నుంచి వాస్తవంగా తిరిగి ఇచ్చే వరకు ఏడాదికి 18 శాతం వడ్డీతో సహా రిఫండ్ చేయాలని ఉత్తర్వులు ఇచ్చింది.
- మియాపూర్‌లోని 'అరైన్ ఎమరాల్డ్' ప్రాజెక్టులో ఫ్లాట్ నంబర్ 502 అప్పగింతను అరైన్ ఇన్‌ఫ్రా సంస్థ నిలిపివేయడంపై రెరా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రూ.6.58 లక్షల బకాయిలు ఉన్నాయన్న కారణంతో ఫ్లాట్‌ను అప్పగించకుండా నిలిపివేయడాన్ని తప్పుబట్టింది. ఆ వాదనను తిరస్కరిస్తూ ఫ్లాట్‌ను తక్షణమే కొనుగోలుదారుకు అప్పగించాలని ఆదేశించింది.

అమలు చేయకపోతే అదనపు జరిమానా

ఆదేశాలను నిర్దేశిత గడువులోగా అమలు చేయాలని సంబంధిత సంస్థలకు 'రెరా' స్పష్టం చేసింది. ఉత్తర్వులను పాటించకపోతే రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) చట్టంలోని సెక్షన్ 63 ప్రకారం అదనపు జరిమానాలు విధించడంతోపాటు చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

వివాదాల్లో చిక్కిన ఎస్ఏఎస్ టవర్స్

(మొదటి పేజీ తరువాయి)

విక్రయ విలువ మాత్రమే చూపించారని ఆరోపించారు. చదరపు అడుగుకు రూ.2,550 నుంచి రూ.12,500 వరకు ధరలకు విక్రయాలు జరిగినట్లు చెబుతూ, వాస్తవంగా ఎంత మొత్తం వసూలైంది? ఎంత మొత్తాన్ని ఒప్పందాలు జరిగాయి? నగదు రూపంలో లావాదేవీలు జరిగాయా? అనే అంశాలపై విచారణ కోరారు. పెట్టుబడిదారుల నుంచి సేకరించిన నిధులను ఇతర రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించారన్నది భూ యజమానుల ప్రధాన ఆరోపణ. అయితే డెవలపర్ సంస్థ ఈ ఆరోపణలను ఖండించినట్లు రేరా ఉత్తర్వుల్లో నమోదైంది. ఈ ఆరోపణలు ఇంకా విచారణలో తేలాల్సి ఉంది.

వ్యయం రూ.817 కోట్లు.. నిధుల సమీకరణ ఎలా?

రేరా విచారణలో ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన ఆర్థిక అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. నిర్మాణ విభాగం అంచనా ప్రకారం మిగిలిన పనులు పూర్తి చేయడానికి సుమారు రూ.817 కోట్లు అవసరమని, ఇతర ఖర్చులు, నిధుల వ్యయాలు కలిపితే మొత్తం అవసరం మరింత పెరిగే అవకాశం ఉందని భూ యజమానుల తరపున వివరించారు. మరోవైపు డెవలపర్ సంస్థ మాత్రం భూ యజమానుల నుంచి ఎదురవుతున్న ఆంక్షలు, విక్రయాలకు అనుమతులు ఇవ్వకపోవడం వల్ల అవసరమైన నిధులు సమీకరించలేకపోతున్నామని వాదించింది. దీంతో ఇరువర్గాల మధ్య వివాదం ప్రాజెక్టు నిర్మాణ పురోగతికి అడ్డంకిగా మారినట్లు రేరా పరిశీలనలో వెల్లడైంది.

కొనుగోలుదారులకు భరోసా ఎప్పుడో?

ఇరువర్గాల మధ్య కొనసాగుతున్న వివాదాలకు కొనుగోలుదారులు బలికావద్దని రేరా స్పష్టం చేసింది. నిర్మాణ పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయడానికి కార్యాచరణ ప్రణాళిక, నిధుల సమీకరణ వివరాలను 21 రోజుల్లో సమర్పించాలని డెవలపర్‌ను ఆదేశించింది. కొనుగోలుదారుల సందేహాలు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్‌లైన్, ఈమెయిల్ ఏర్పాటు చేయాలని, ఏడు పనిదినాల్లో స్పందించాలని సూచించింది. భూ యజమానులు, డెవలపర్లు తమ మధ్య ఉన్న వివాదాలను చట్టపరంగా పరిష్కరించుకోవాలని, వాటి ప్రభావం నిర్మాణ పనులపై పడకుండా చూడాలని హెచ్చరించింది. మొత్తంగా ఎస్ఏఎస్ టవర్స్ వ్యవహారంలో నిధుల వినియోగం, విక్రయాల పారదర్శకత, నిర్మాణ పూర్తి, కొనుగోలుదారుల ప్రయోజనాల పరిరక్షణ ఇప్పుడు అత్యంత కీలకంగా మారాయి. రేరా విధించిన నిబంధనలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతాయి? నిర్మాణం తిరిగి వేగం పుంజుకుంటుందా? కొనుగోలుదారులకు తమ యూనిట్లు ఎప్పటికి అందుతాయి? అన్నది వేచి చూడాల్సి ఉంది.

రేరా కీలక ఆదేశాలు,ప్రత్యేక ఖాతాలోకి నిధులు..

ఈ వ్యవహారంపై 2025 ఆగస్టు 23న వెలువరించిన ఉత్తర్వుల్లో రేరా పలు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రాజెక్టులో భవిష్యత్తులో జరిగే విక్రయాలు, లీజుల ద్వారా వచ్చే మొత్తాల్లో చట్టప్రకారం 70 శాతం నిధులను ప్రత్యేక రేరా ఖాతాలో జమ చేయాలని స్పష్టం చేసింది. ప్రాజెక్టు ఇంజినీర్, ఆర్కిటెక్ట్, చార్టర్డ్ అకౌంటెంట్ ధ్రువీకరణ ఆధారంగానే నిర్మాణ పనుల పురోగతికి అనుగుణంగా నిధులు ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. ప్రతి మూడు నెలలకు బ్యాంకు లావాదేవీలు, ఆదాయ వ్యయ వివరాలను సమర్పించడంతోపాటు నెలవారీ నిర్మాణ పురోగతిని ఛాయాచిత్రాలు, ధ్రువీకరణ పత్రాలతో వెల్లడించాలని సూచించింది. కొనుగోలుదారుల సంఘం ఏర్పాటు చేయడానికి కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

రేరా ఏమన్నదంటే?

భూ యజమానులు నిధుల మళ్లింపుపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని కోరినప్పటికీ, ప్రాథమిక ఆధారాలతో నిధుల దుర్వినియోగం నిర్ధారణ కాలేదని రేరా పేర్కొంది. ఈ దశలో పూర్తిస్థాయి ఆడిట్ చేపడితే నిర్మాణ పనులు మరింత ఆలస్యమయ్యే ప్రమాదం ఉందని అభిప్రాయపడింది. అయితే నిర్మాణ పురోగతికి అనుగుణంగా ఖర్చుల వివరాల్లో 15 శాతానికి మించి వ్యత్యాసం కనిపించినా, వరుసగా మూడు నిర్మాణ లక్ష్యాలు విఫలమైనా పరిమిత స్థాయిలో ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టడంతోపాటు ప్రాజెక్టు రిజిస్ట్రేషన్ రద్దు దిశగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించింది. డెవలపర్ మార్పు కోరుతూ భూ యజమానులు చేసిన విజ్ఞప్తిని కూడా అప్పట్లో ముందస్తు దశలో ఉందని తిరస్కరించింది.

తేలాల్సిన వాస్తవాలు..

తెలంగాణ రియల్ ఎస్టేట్ నియంత్రణ సంస్థ 2025 ఆగస్టు 23న వెలువరించిన ఫిర్యాదు నంబర్ 71/2025, సుమోటో కేసు నంబర్ 208/2025 ఉత్తర్వుల ఆధారంగా ఈ వ్యవహారంలోని అంశాలు వెలుగులోకి వచ్చాయి. విక్రయాల విలువ, వసూలైన మొత్తాలు, నిధుల వినియోగం, నిర్మాణ వ్యయాలకు సంబంధించి భూ యజమానులు చేసిన ఆరోపణలు ఇంకా విచారణలో తేలాల్సి ఉంది. నిధుల మళ్లింపు జరిగినట్లు ఇప్పటివరకు తుది నిర్ధారణ కాలేదు. మరోవైపు డెవలపర్ సంస్థ ఆరోపణలను ఖండించింది. ఈ నేపథ్యంలో పరస్పర ఆరోపణల నడుమ కొనుగోలుదారుల ప్రయోజనాలు కాపాడటం, నిర్మాణాన్ని పూర్తి చేయడం రేరా ముందున్న ప్రధాన సవాలుగా మారింది.



సోనియా ఆత్మకథలో తెలంగాణ ఏదీ?

(మొదటి పేజీ తరువాయి)

ఒత్తిడి, ఉద్యమంలో కొట్టుకుపోతామనే భయంతోనే రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించిందా' అని మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌లో వ్యాఖ్యానించారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రజల పోరాటం ద్వారా రాష్ట్రం సిద్ధించిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌కు మాజీ ప్రధాని పీవీ నరసింహారావుపై అంత అభిమానం ఉంటే ఢిల్లీలో ఆయన అంత్యక్రియలు ఎందుకు నిర్వహించలేదని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల త్యాగాలను కాంగ్రెస్ చెరిపేయలేదన్నారు.

భారత్ సమ్మిట్‌తో ఏం సాధించారు?

'రూ.100 కోట్లతో భారత్ సమ్మిట్ నిర్వహించి ఏం సాధించారు?' అని కాంగ్రెస్ నేతలను కేటీఆర్ ప్రశ్నించారు. కొడంగల్‌కు రూ.9 వేల కోట్లు తరలించారని, మేడిగడ్డ నీటిని ఒడిసిపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మూసీ సుందరీకరణకు 10 టీఎంసీల నీరు అవసరమవుతాయని, కరువు వేళ మూసీ సుందరీకరణ చేపట్టడం పిచ్చి పని ఆయన మండిపడ్డారు. కరువు సమయంలో ప్రభుత్వ సొమ్ము దుబారా చేస్తున్నారని దుయ్యబట్టారు. కొండపోచమ్మ సాగర్‌లో 16 టీఎంసీల నీరు ఉందని, కొండపోచమ్మసాగర్ నుంచి రైతులకు సరఫరా అయ్యే నీళ్లే కేసీఆర్ భూమికి కూడా అందుతున్నాయని చెప్పారు. కేసీఆర్ 67 ఎకరాలకు ప్రత్యేకంగా సప్లై అవ్వడంలేదని ఆయన తెలిపారు. కేసీఆర్ ప్రాజెక్టులకు దేవతల పేర్లు పెట్టారని, కానీ ఎప్పుడూ తన పేరు పెట్టుకోలేదని అన్నారు. ఒకవేళ కాళేశ్వరం పేరును కాంగ్రెస్ మార్చితే, తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న ప్రాజెక్టుల పేర్లు మార్చేస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం అని ఆయన దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి అందరికీ అంగరక్షకుడిగా మారారని, ఇతరులను మెప్పించే ప్రయత్నంలో ఆయన తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. బీజేపీ నాయకులు రాంచందర్ రావు, బండి సంజయ్ కూడా అంగరక్షకుల్లా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. పోరాటాలకు పేరుగాంచిన గడ్డపై పుట్టిన నాయకులు కేవలం రాజకీయ పదవుల కోసం రాష్ట్ర ఆత్మగౌరవాన్ని ఎలా దెబ్బతీస్తారని ఆయన ప్రశ్నించారు. 22ఏ పేరుతో కోటి ఎకరాల భూమిని దిగ్బంధించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4.5 లక్షల కోట్లు అప్పు చేసిందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నారని, కానీ రోజురోజుకూ నీటి ట్యాంకర్ల సంఖ్య పెరుగుతున్నదని తెలిపారు. 'ప్రజలు నీళ్ల లేక ఇబ్బంది పడుతున్నారు. బహుశా మంత్రి తన నివాసంలో తాగునీరు అందుబాటులో ఉందని నగరం మొత్తానికి సరిపడా తాగునీరు ఉన్నట్లుగా భావిస్తున్నారేమో' అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.

ఖాతా శాఖ కార్యాలయం: వరంగల్, వరంగల్.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 (2) క్రింద

దిగువ తెలిపిన రుణగ్రహీత/లు, సహ- రుణగ్రహీతలు & హామీదారులు బ్యాంక్ నుండి వారు పొందిన రుణ సదుపాయాల ప్రిన్సిపల్ మరియు వడ్డీ తిరిగి చెల్లింపులలో విభిన్నమైనరు మరియు రుణాలు నిరర్థక ఆస్తులు (NPA)గా వర్గీకరించబడినవి. వారి చిరునామా తెలిసిన చిరునామాలకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని 13 (2) క్రింద వారికి నోటీసులు పంపబడినప్పటికీ, కాని అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. మరియు అందువల్ల ఈ బహిరంగ ప్రకటన విధానంలో అందుబాటులోకి వారికి తెలియజేయడమైనది.

పంజాగుట్ట శాఖ (6485) రుణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీమతి కొలుగూరి సుధీరత, తండ్రి కొలుగూరి వేమయ్య, ఇంటి నం. 16–120, ఐడియల్ రోడ్, పంజాగుట్ట, బేగంపేట్–505468, శ్రీ రాజా గాజుల, తండ్రి గాజుల ప్రకాష్, ఇంటిం. 6–4–318, కార్ఖానా గడ్డ బేగంపేట్–505001.
డిమాండ్ నోటీసు తేదీ: 10–11–2026 NPA తేదీ: 29–10–2026
బాకాయి మొత్తం: రూ. రూ.10,36,436.33 (పదిలక్షల ముప్పై ఆరు వేల నాలుగు వందల ముప్పై మూడు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తుల వివరణ: పంజాగుట్ట మున్సిపాలిటీ పరిధిలో కడింగల్ జిల్లా, పంజాగుట్ట మండలం, రామన్నగూడ గ్రామం వద్దగల 121 చ.గజాలు లేదా 101.15 చ.మీటర్ల విస్తీర్ణం ఐబిని నం. 16–120/1 కలిగిన నివాస భూమి మరియు భవనం యావత్తు మరియు సలహదుల్లు: ఉత్తరం: వస్త్ర పరమేశ్వరి టింబర్, దక్షిణం: జీవరత్నం ఐ.నం. 16–120, తూర్పు: R&B రోడ్డు (పంజాగుట్ట నుండి జమ్మికుంట), పడమర: పెద్దలు ప్లాట్.
CERSAI ASSET ID:200036794413 SECURITY INTEREST ID: 400036859246

పెనుగొండ శాఖ (6485) రుణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ శివశంకర బ్రదర్స్, ఐబిని నం. 3–110/1, రాధవృత్తాంద, కేసముద్రం, మహబూబాబాద్–506112, శ్రీ గుగులోతు లక్ష్మీనివాస్, ఐబిని నం. 3–110/2, ముక్కాలమ్మ తాండ, కేసముద్రం, మహబూబాబాద్–506112, శ్రీమతి గుగులోతు సునీత, ఐబిని నం. 3–110/2, ముక్కాలమ్మ తాండ, కేసముద్రం, మహబూబాబాద్–506112
డిమాండ్ నోటీసు తేదీ: 10–11–2026 NPA తేదీ: 29–10–2026
బాకాయి మొత్తం: రూ. రూ. 42,42,783.65 (నలభై రెండు లక్షల నలభై రెండు వేల ఏడు వందల ఎనభై మూడు రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తుల వివరణ: తెలంగాణ రాష్ట్రం, మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, కేసముద్రం గ్రామం మరియు జి.పి.బిమిట్స్, కేసముద్రం నుండి ఎసగుర్తి PWD రోడ్డు వద్దగల 203.33 చగజాలు లేదా 170.00 చ.మీటర్ల విస్తీర్ణం, ఐబిని నం. 5–2 యొక్క సర్వే నం. 264 వద్దగల భూమి మరియు నివాస భవనం యావత్తు మరియు సలహదుల్లు: ఉత్తరం: 9 అ.వి.రోడ్డు, దక్షిణం: కేసముద్రం నుండి నుగుర్తి PWD రోడ్డు, తూర్పు: అన్నవాళ్లుల వీరభద్రయ్య ఖాళీ స్థలం, పడమర: పాము ఉప్పలయ్య ఖాళీ స్థలం.
CERSAI ASSET ID:200037933572 SECURITY INTEREST ID:400015986686

గజ్వేల్ శాఖ (4174) రుణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ పులుగారి ఆశోక్ గౌడ్, తండ్రి పులుగారి నారాగౌడ్, ఐబిని నం. 2–74, దౌల్తాబాద్, సిద్దిపేట్–502274.
డిమాండ్ నోటీసు తేదీ: 10–11–2026 NPA తేదీ: 04–11–2026
బాకాయి మొత్తం: రూ. రూ. 12,57,803.65 (పద్నింలు లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల మూడు రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో సహా.
స్థిరాస్తుల వివరణ: తెలంగాణ, సిద్దిపేట జిల్లా, దౌల్తాబాద్ మండలం, సిద్దిపేట రెవెన్యూ దౌల్తాబాద్ వద్దగల సర్వే నం. 962/ఏ1 మొత్తంలో 118.16 చగజాలు (98.79 చ.మీటర్లు) విస్తీర్ణం ప్రస్తుత అపీసీసీయస్ ఐబి యావత్తు మొత్తం ఫ్లాట్ సలహదుల్లు: ఉత్తరం: పులుగారి అంజనేయులు గౌడ్ భూమి, దక్షిణం: పులుగారి నారాగౌడ్ భూమి, తూర్పు: సర్వే నంలో 968లో భూమి మరియు రోడ్డు, పడమర: ప్రభుత్వ భూమి.
CERSAI SECURITY INTEREST ID: 400035471991 ASSET ID: 200035412262

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సర్వీసు కొరకు చర్యలు చేపట్టబడుతున్నవి పై రుణగ్రహీత (లు) మరియు / లేదా వారి హామీదారు(లు) (వర్తించు విధంగా) ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులోగా బకాయి మొత్తం రెట్టింపవలసిందిగా ఐదుమూలంగా కోరబడుతున్నారు, లేని యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 (2) –సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడతాయి.

సం/–ఆథీకృత అధికారి

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయం– మంచిర్యాల జిల్లా

ఇ–ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

టెండర్ ప్రకటన నం. E1/09/NC–25/kytply/Mplty/2026–27, తేదీ.16–11–2026

1. క్ర.సం.1, 2., వివరణ: మున్సిపల్ జనరల్ ఫండ్ క్రింద క్యాతన్‌పల్లి టౌన్‌లో వివిధ అభివృద్ధి పనులకు ఇ–ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంలో టెండర్లు కోరబడుతున్నవి. 3. పనుల సంఖ్య: 01 నం., 4. డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం: 16–11–2026న సా. 4.00గం., 5. డౌన్‌లోడ్ ముగింపు తేది మరియు సమయం :23–11–2026న సా. 4.00గం. వివరాల కొరకు సంప్రదించండి: మున్సిపల్ కమిషనర్/ మున్సిపల్ ఇంజినీర్, క్యాతన్‌పల్లి, ఫోన్ నం. 8555848006, 9121283460,వెబ్‌సైట్:www.eprocurement.gov.in

సం/– కమిషనర్, క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ
DIPR RO.No. 13897-PP/CL/ADVT/2026-27, Dt: 17-11-2026

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) **కాప్రా సైనిక్‌పురి శాఖ (03271)** 1–8–64 & 65, రామచంద్ర హాస్పిటల్ ఎదురుగా, కమలానగర్, ECIL పోస్ట్, హైదరాబాద్–62

ఇ–వేలం అమ్మకం ప్రకటనకు సవరణ

బిర్షేరు: మెస్సర్స్ పెద్దు EV ప్రొడక్ట్స్, ప్రైవేట్ లిమిటెడ్ ఖాతాకు సంబంధించి 11–11–2026న పెట్టో ఇండియా వార్తా పత్రిక మరియు విజయవాడ వార్తా పత్రిక (తెలుగులో) ప్రచురితమైన 10–11–2026 తేదీగల ఇ–వేలం అమ్మకం ప్రకటన.

ప్రతిష్ఠింపు రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు అందుబాటులో తెలియజేయునది ఏమనగా రుణగ్రహీత(లు) S.A.No.622 ఆఫ్ 2026 కలిగిన సెక్యూరిటైజేషన్ అప్లికేషన్‌లో IA 4144/2026 మరియు 4145/2026 ప్రకారం సవరణ పిటీషన్ వాలు చేయుట ద్వారా గౌరవనీయ డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్–II (DRT–II), హైదరాబాద్ సమక్షంలో పైన తెలిపిన ఇ–వేలం అమ్మకం ప్రకటనను సవాలు చేశారు. సదరు ప్రొసీడింగ్స్‌లో గౌరవనీయ DRT–II షెడ్యూల్ చేయబడిన వేలంపై ప్రకటనలో కూడిన స్టే మంజూరు చేస్తూ 16–11–2026 తేదీగల మధ్యంతర ఉత్తర్వు జారీ చేశారు. తదుపరుగుణంగా 30–11–2026న షెడ్యూల్ చేయబడిన ఇ–వేలం ఖరారు 26–11–2026న పోస్ట్ చేయబడిన S.A. ప్రతినిధి లోబడి ఉంటుంది.

10–11–2026 తేదీగల ఐబికల్ ఇ–వేలం అమ్మకం ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ అస్సే (లు) యొక్క ఇతర నియమ నిబంధనలు మరియు వివరణలో ఎటువంటి మార్పు లేదు. ఇ–వేలంలో పాల్గొనే ముందు పై గమనిను గమనించవలసిందిగా కోగొరు పిర్తర్లు సూచించబడుతున్నారు.

తేదీ: 17–11–2026, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

PROFECTUS CAPITAL

ప్రోఫెక్టస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ ఆఫీస్ చిరునామా: ఆఫీస్ నం. 3B, 35 నుండి 40, 3వ అంతస్తు, ఫీనిక్స్ ప్యాగరగాన్ ప్లాజా, LBS మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి – 400070

సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత మరియు సహ–రుణగ్రహీతలు అయిన మీరు సెక్యూరిటీ తెలిపిన ఆస్తులను తనఖాపెట్టుల ద్వారా రుణం పొందారు మ